తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
బుధవారం
13 ఆగష్టు 2025
పేజీలు : 8

### రోగులను ప్రవేట్ ఆసుపత్రికి తరలించే వ్యక్తులపై

# చర్యలు తీసుకోవాలి

### భువనగిరి జిల్లాఏరియా ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, ఆగష్టు 11(జనంసాక్షి)**
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజీగా అభివృద్ధి చెందుతుందని, అధికారులు ఎలాంటి అలసత్వం వహించకుండా ఎప్పటి కప్పుడు చూడాలని జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ ను స్థానిక శాసనసభ్యులు ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపం ఉంటే సహించేది లేదని ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత డాక్టర్లపై ఉందని అన్నారు. ప్రవేట్ వ్యక్తులు ఏరియా ఆసుపత్రి ముందు ఉన్న ఆసుపత్రుల్లో వైద్యం చేయించడానికి తీసుకెళుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. రోగులను ప్రవేట్ ఆసుపత్రికి తరలించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అన్నారు..ముందు తరాలకు ఉపయోగపడే విధంగా భువనగిరి జిల్లా కేంద ఆస్పత్రి ఉండాలని అన్నారు..జిల్లా ఆసుపత్రిలో ప్రధానమైన సమస్యను వెంటనే పరిష్కరిం చాలి. రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే వారికి భరోసాని కల్పించడం వైద్యుల పని.. ప్రవేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తే సహించేది లేదు.. ప్రైవేట్ ఆసుపత్రిలోకి వెళ్లి డబ్బులు అన్ని ఖర్చుపెట్టిన తరువాత అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెల్లమని చెప్తారు.జిల్లా ప్రజలకు భరోసాను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య పరికరాలు ఉన్నాయి.. ముఖ్యమైన కొన్ని పరికరాలను త్వరలోనే జిల్లా కేంద్ర ఆస్పత్రిలో తీసుకురావడం జరుగుతుంది. గతంలో ఈ ఆసుపత్రికి వచ్చిన రోగులను హైదరాబాద్ లేదా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించేవారు. ఇప్పుడు అన్ని రకాల వైద్య సేవలు ఇక్కడ అందించడం జరుగుతుంది.. సాధారణ ప్రసవాలకు వైద్యులు ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.








### తుంగతుర్తి మండలంలో

# దంచి కొట్టిన వర్షం

### నిండిన చెరువుల కుంటలు..ఆనందంలో రైతాంగం

## వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట పట్టణంలో సోమవారం రాత్రి ఆకస్మికంగా వచ్చిన వర్షం వల్ల వరద ఉధృతికి జలమయమైన ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వెనుక, ఆర్ కె గార్డెన్, ప్రియాంక కాలనీ ప్రాంతాలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు, మున్సిపల్ కమీషనర్ హనుమంత రెడ్డితో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షపు నీరు నిలచిన ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా జేసీబీ సహాయంతో నీరు దారి మళ్లించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, సానిటరీ జవాన్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు

- ప్రతీ గడపగడపకు సంక్షేమ ఫలాలు..
- మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..
- ఇచ్చిన ప్రతి హామీలు నెరవేర్చుతున్నాం..
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి..
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్..



**చందంపేట ఆగస్టు 12 (జనంసాక్షి)**
చందంపేట మండలంలోని రేకులగడ్డ రోడ్డు నుండి నల్లచెలముల గ్రామం వరకు 1.60 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్తగా రేషన్ కార్డులు, రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ.10 లక్షల పెంపు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ముంగిటకు తీసుకు వచ్చినట్టు చెప్పారు. ప్రతి కుటుంబానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. మరోవైపు గ్రామ గ్రామాన ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చెప్పారు. తమ సేవలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.చందంపేట మండలం లోని పెద్దముల గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామంలో శ్రీ శ్రీ అంకాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంకాలమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ మిగతా 2లో



## జాతరకు రావాలని మంత్రి ఉత్తమ్‌కు ఆహ్వానం

**హుజూర్ నగర్, ఆగస్టు 12 (జనంసాక్షి):**
ఈ నెల 17, 18, 21 తేదీలలో జరగనున్న ముత్యాలమ్మ జాతరకు రావాలని కోరుతూ మంగళవారం హుజూర్ నగర్ శాసనసభ్యులు రాష్ట్ర నీటి పారుదల, ఫౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ముత్యాలమ్మ జాతర నిర్వహణ కమిటీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హుజూర్ నగర్ లో జరిగే ముత్యాలమ్మ జాతరకు తప్పక వస్తానని హామీ ఇచ్చారు. దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ జాతర నిర్వహణ కమిటీ సభ్యులు తండు ప్రసాద్, కంచర్ల అరవిందరెడ్డి, వేముల నర్సయ్య, బెల్లంకొండ అమర్, పశ్య శ్రీనివాసరెడ్డి, రామిశెట్టి రాము, పేరం నర్సింహ, చింతకాయల శేఖర్ లు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలను తనిఖీ చేసిన ఎంపీడీవో

**టేకులపల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి):** ఇటీవల గ్రామపంచాయతీ కార్యదర్శిల పనితీరుపై ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిరసనలు వ్యక్తం అవుతున్న దృష్ట్యా టేకులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బైరు మల్లేశ్వరి మండలంలోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాలను మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. గంగారం, లచ్చగూడెం కిష్టారం, బర్లగూడెం, చింతోనిచలక, ముత్యాలం పాడు క్రాస్ రోడ్ పంచాయతీలను సందర్శించి నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాల పట్ల కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల అలసత్వం వహించొద్దని, ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ విధులకు తప్పక హాజరు కావాలని ఆదేశించారు. నిర్వహిస్తున్న నర్సరీలను, ఇంకుడు గుంటలను, ప్రకృతి వనాలను, చెరువులను ఈ పర్యటనలో భాగంగా పరిశీలించారు. చింతొని చలక గ్రామ పంచాయతీ పరిధిలోని గుత్తికోయల ఆవాసమైన సర్వన బోడు గ్రామాన్ని సందర్శించి వారితో నీటి సమస్యలు, ఇతర సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కిష్టారం అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలకి భోజన మెనూ వివరాలను తెలుసుకొని, పిల్లల హాజరు శాతాన్ని పరిశీలించారు.







అదేవిధంగా బర్లగూడెం, మొట్లగూడెం గ్రామం నందు గల రాయపాడు బ్రిడ్జిని పరిశీలించి వరద ప్రవాహం వలన కలిగే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జక్కుల గణేష్ గాంధీ, ఏపీవో కాళంగి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు కవిత, అనిల్, సునీల్, సతీష్, శ్వేత, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ తిరుపతయ్య, జీవన్ టెక్నికల్ అసిస్టెంట్ భీముడు, క్షేత్ర సహాయకులు సత్యనారాయణ,సరిత, ధనలక్ష్మి, తేజావతు లకన్ పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు

దేవర కొండ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. చందంపేట మండలంలోని యల్మలమంద గ్రామంలో కేతావత్ నాన్య గారి కుమారుడి వివాహా (రిసెప్షన్) మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు తావులేదు

**మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్**



**మునగాల, ఆగస్టు 12(జనంసాక్షి):** మునగాల మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు ఉండదని ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. మండల పరిధిలో అక్రమ వ్యాపారాలు, గుడుంబా తయారీ, ఇసుక అక్రమ రవాణా, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే సమాచారం అందించాలని కోరారు. చట్టం ఉల్లంఘించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# దళిత జర్నలిస్టుల పోరం జిల్లా అధ్యక్షుడు గా జానయ్య



**వేములపల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి):** దళిత జర్నలిస్టుల ఫోరం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గా వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పుట్టల జానయ్య ను నియమిస్తున్నట్లు దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.డేవిడ్ రాజ్ లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జానయ్య కునియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడు తూ నాపై నమ్మకం తో దళిత జర్నలిస్టుల ఫోరంజిల్లాఅధ్యక్షుడుగా నియమించిన దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్. ప్రధాన కార్యదర్శి ఏ.డేవిడ్ రాజ్, లకు కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకంతో రాష్ట్ర కమిటీ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయ కుండా జిల్లాలోని అన్ని మండలాల లో దళిత జర్నలిస్టుల ఫోరమ్ కమిటీల ను ఏర్పాటు చేసి సెప్టెంబర్ లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. పుట్టల జానయ్య నియామకం పట్ల పలువురు జర్నలిస్టులు మిత్రులు అభినందనలు తెలియజేశారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి

**ఖమ్మం, ఆగష్టు 12 (జనం సాక్షి)** ఖమ్మం 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర, సారధి నగర్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులైన బానోతు మంగమ్మ కు 35,500/- మిడిదొడ్డి రాజయ్యకు 37,500/-, కొంగర శ్రీశైలం కు 20,000/- , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లబ్ది దారుల ఇంటికి వెళ్లి అందించారు.ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 3 చెక్కులకు కలిపి రూ.ఎ93,000/- మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావుఅధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర్ ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి అదృశ్యం



**చౌటుప్పల్, ఆగస్టు 12(జనం సాక్షి):** మండల పరిధిలోని తూప్రాన్‌పేట గ్రామానికి చెందిన వద్ది ప్రవీణ్ (30) ఈనెల 11న ఉదయం తన బైక్ పై ఇంటి నుండి వెళ్లి ఇంతవరకు తిరిగి రాకపోవడంతో మంగళవారం ఈ విషయంపై అతని భార్య దీపిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు



**చౌటుప్పల్, ఆగస్టు 12 (జనంసాక్షి):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గ విస్తరణలో పదవి దక్కాలని ఆకాంక్షిస్తూ పట్టణ కేంద్రంలోని 18వ వార్డులోని శ్రీ హనుమాన్ దేవాలయంలో మాజీ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ-భాస్కర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# విక్రయించిన సాగుభూమిపై తిరిగి పట్టా పొందే ప్రయత్నం

**స్థానిక తహసిల్దార్ కి ఫిర్యాదు చేసిన పట్టా కలిగిన కొనుగోలు దారులు**

**బై నెంబర్లతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సిబ్బంది**

**టేకులపల్లి, ఆగస్టు 12(జనంసాక్షి):** గతంలో విక్రయించిన సాగు భూమిని కొనుగోలుదారులు పట్టా పొందినప్పటికీ, బై సర్వేనెంబర్లతో తిరిగి ఆ భూమి పైనే పట్టా పొందే ప్రయత్నం చేస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది.టేకులపల్లి మండలం గోలియా తండా గ్రామపంచాయతీ కి చెందిన మూడు లాల్ సింగ్, మూడు వీరన్న, మూడు నీల అనే వ్యక్తులు మూడు సుందర్ వద్ద సర్వేనెంబర్ 239 /150 రెవెన్యూ వ్యవసాయ సాగుభూమి ఆరు ఎకరాల 28 గంటల భూమిని 1998, 1999, 2000 సంవత్సరం లో కొనుగోలు చేశారు.ఆ భూమిని 2019లో తెలంగాణ ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకం,భూమి యజమాని హక్కు పత్రం పొందారు. అప్పటి నుండి ఆ భూమిని సాగు చేసుకుంటున్నారు. వ్యవసాయ భూమిపై వస్తున్న రైతు బంధును కూడా తమ ఎకౌంట్లో జమవుతుందని తెలిపారు.



25 ఆగస్టు 17న ఆన్లైన్లో చూడగా సర్వేనెంబర్ 239/150 సర్వే నెంబర్లు మూడు మంగ్యా తండ్రి సుందర్ పేరున ఉన్నట్టు కనిపిస్తుందని పై ముగ్గురు కొనుగోలు చేసిన రైతులు తెలిపారు. కొనుగోలు చేసిన భూమి యొక్కసర్వే నెంబరు తమకు పట్టాలు ఉండగా, అదే సర్వే నెంబరు కలిగిన భూమి మళ్లీ మంగ్య అనే వ్యక్తికి ఎలా ఆన్లైన్ పహానిలు చూపిస్తుందో ఆందోళన చెందుతూ స్థానిక తహసీల్దారికి ఫిర్యాదు చేసి విలేకరులకు వివరించారు. కొంతమంది రెవెన్యూ సిబ్బంది మామూళ్ల కు కక్కుర్తి పడి గతంలో తండ్రి కి సంబంధించిన భూమి వివరాలు ఆధారంగా ఉన్న సర్వే నెంబర్ కు బై నెంబర్ వేసి పాస్ బుక్ ఇప్పించే ప్రయత్నాలు ఇలాంటివి మండలంలో అనేకం వినపడుతున్నాయి. పట్టా పొందటానికి డిజిటల్ సైన్ తో అసలు సర్వే నెంబర్ కు బై నెంబర్లతో సిద్ధం చేసి చాలా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ధరణి నిలుపుదాలతో డిజిటల్ సైన్ కాకుండా పాస్ పుస్తకాలు చాలా రావాల్సి ఉన్నాయి. అందులో ఇలాంటి అక్రమాలు మండలంలో చాలా ఉన్నట్లుగా ఆరోపణలు వినపడుతున్నాయి. సంబంధిత అధికారులు దృష్టి సారించి విచారణ చేపట్టాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరుకున్నారు.

# తహసీల్దార్ కు భారత రాజ్యాంగ పుస్తకం బహుకరణ

**బహుకరించిన సామజిక కార్యకర్త రాయిరాల సుమన్ మౌర్య**



**మునగాల, ఆగస్టు 12(జనంసాక్షి):** మునగాల తహసీల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ ను మునగాల మండల ప్రముఖ సామాజిక కార్యకర్త రాయిరాల సుమన్ మౌర్య మర్యాద పూర్వక%శీ%గా కలిసి భారత రాజ్యాంగ పుస్తకాన్ని మంగళవారం బహుకరించారు. మండలంలోని రైతుల సమస్యలు తెలియజేసి వాటిని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని, భూభారతి ద్వారా పెండింగ్ లో ఉన్న రైతుల భూములకి పట్టాలు వీలైనంత త్వరగా అందించాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తహసిల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యమ నాయకులు పచ్చిపాల రామకృష్ణ, జనసేన మండల నాయకులు బాదే అంజి, బడేటి సాయిరాం, కాలే భార్గవ్, చిర్రా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండలంలో
# దంచి కొట్టిన వర్షం..
### నిండిన చెరువుల కుంటలు.. ఆనందంలో రైతాంగం



**తుంగతుర్తి ఆగస్టు 12 (జనంసాక్షి)**
గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాలకు తుంగతుర్తి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో చెరువులు కుంటలు నిండిపోయి అలుగులు పోస్తున్నాయి. మొన్నటి వరకు సరైన వర్షపాతం లేక రైతులు వేసిన వరి. పత్తి చేలు ఎండి పోతున్న వేళ భారీ వర్షం పడడంతో రైతుల కళ్ళల్లో ఆనందో వెలిసింది. సరైన వర్షపాతం లేక చెరువుల్లో నీరు లేకపోవడంతో రైతులు తమ వ్యవసాయ బావుల కింద వరి సాగు చేశారు. ఇటీవల పాడిన వర్షాలకు చెరువులు నిండడంతో చెరువుల కింద వరి నాట్లు వేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారు. ముఖ్యంగా కురిసిన భారీ వర్షాలకు పొలాలపై వరద ప్రవహించే గట్లన్నీ తెగిపోయాయి ముఖ్యంగా మండలంలో అతిపెద్ద చెరువు అయినా రుద్రమ్మ చెరువు అలుగు పోసింది. తూర్పు గూడెం గ్రామం వద్ద చెరువు అలుగుపోవడంతో గానుగుబండ తూర్పు గూడెం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి అదేవిధంగా సంగం వాగు ఉధృతంగా ప్రవహి స్తునడంతో కోడూరు కొమ్మాల తుంగతుర్తి మధ్య రాకపోకలు



నిలిచిపోయాయి గొట్టిపర్తి కర్నాలకుంట తండా వద్ద పాలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది వెలుగు పెల్లి కేశవపురం గ్రామాల మధ్య బంధం వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామా లకు రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు ఎలాంటి ప్రమాద లు జరగకుండా సమీప వాగుల వద్ద కాపలా ఉన్నారు. దీంతో చాపలు పట్టేందుకు ఆయా గ్రామాల్లోని ప్రజలు చెరువులు అలుగు పోస్తున్న దగ్గరికి వెళ్లి ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లి చాపల వలలతో చాపలు పట్టటంలో నిమగ్నులయ్యారు.

# వెస్టేజ్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత
### మృతుని కుటుంబానికి అండగా నిలిచిన వేస్టేజ్ సంస్థ

మర్రిగూడ, ఆగస్టు 12( జనంసాక్షి)
నల్లగొండ జిల్లా,మర్రిగూడ మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన సిద్దాపురం సాయిలు, గతంలో వెస్టేజ్ సంస్థకు విశేష సేవలు అందించారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతి చెందడంతో, వెస్టేజ్ సంస్థ ప్రతినిధులు సాయిలు కుటుంబాన్ని పరామర్శించి యాబై మూడు వేల ఐదు వందల పదహారు రూపాయలను, ఆర్థిక సహాయంగా అందించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకున్న, వేస్టేజ్ సంస్థను ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెస్టేజ్ విఎంసిఎం ఎంఆర్ విజయరాజు, జి రామకృష్ణ, జే మల్లేష్, ఎస్ బిక్షం, ఎం. నరసింహ, ఎన్ శివకుమార్, డి. సుష్మ, విజయ, నజీర్, శంకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సీతారాం ఏచూరి జయంతి

చౌటుప్పల్, ఆగస్టు 12(జనం సాక్షి):
సీతారాం ఏచూరి జయంతి వేడుకలను మంగళవారం సిపిఎం పార్టీ మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో జరుగుతున్న అన్యాయాలను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడుతూ బీహార్‌లో నెల రోజుల్లోనే నిరుపేదలు, అసంఘటిత కార్మికులు సహా 62 లక్షల ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్‌గా మారి, బిజెపికి అనుకూలం కాని ప్రాంతాల్లో వివిధ కారణాలు చూపిస్తూ ఓట్లను తొలగిస్తున్నదని విమర్శించారు. ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఖండించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి. పాషా, గంగాదేవి సైదులు, రాగిరి కృష్ణయ్య, గోశిక కరుణాకర్, నాయకులు బొడ్డు అంజిరెడ్డి, బోయ యాదయ్య, తూర్పునూరి మల్లేశం, కొండే శ్రీశైలం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ టైర్‌లో చీర చిక్కుకోవడంతో వృద్ధురాలు మృతి

**చౌటుప్పల్, ఆగస్టు 12(జనం సాక్షి):**
అంత్యక్రియలకు వెళ్లి తిరిగి వస్తుండగా చీర బైక్ టైర్‌లో చిక్కుకోవడంతో వృద్ధురాలు మృతి చెందింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం బోయ బిక్షం (40) తన తల్లి బోయ సాయమ్మ (70)తో కలిసి ఈనెల 10న తన స్ప్లెండర్ బైక్ పై చిన్నకొండూరుకు బంధువుల అంత్యక్రియలకు వెళ్లి తిరిగి పంతంగి గ్రామానికి వస్తుండగా, సాయంత్రం చౌటుప్పల్‌లోని శ్రీని కంపెనీ సమీపంలో రాగానే బైక్ వెనుక కూర్చున్న సాయమ్మ చీర టైర్‌లో చిక్కుకోవడంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో సాయమ్మ, బిక్షంలకు, గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని 108 అంబులెన్స్‌లో చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం సాయమ్మను ఉస్మానియా హాస్పిటల్, హైదరాబాద్‌కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 11న మృతి చెందింది. ఈ ఘటనపై బిక్షం భార్య బోయ అరుణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ధ్వంసమైన రోడ్లను మరమ్మత్తు చేయాలి

**అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడాలి**
**సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం**
**సిపిఎం ఆధ్వర్యంలో ధ్వంసమైన రోడ్ల పరిశీలన- నిరసన**





**రామన్నపేట, ఆగస్టు 12 (జనంసాక్షి):**
మండలంలోని మునిపంపుల గ్రామంలో అస్తవ్యస్తంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న గుంతల రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేసి సమస్య పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నాయకులు, ప్రజలతో కలిసి ధ్వంసమైన రోడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల మూలంగా గ్రామంలో రోడ్డు ధ్వంసమై పెద్ద పెద్ద గుంతలుగా మారి వర్షం నీటితో చెరువును తలపిస్తుందన్నారు. రోడ్డు మొత్తం బురదమయంగా మారి చిత్తడి చిత్తడిగా మారి కనీసం నడవలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ విగ్రహం వద్ద గ్రామ పంచాయతీకి చెందిన డ్రైనేజీపై రోడ్డు కుంగడం మూలంగా పెద్ద రంధ్రం రోడ్డు మధ్యలో పడడంతో ద్విచక్ర వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. పలు మార్లు అధికారులకు విన్నవించినా స్పందించకుండా పెడచెవిన పెడుతున్నారని వాపోయారు. వెంటనే ఆర్%డ%బి మరియు పంచాయతీరాజ్ అధికారులు చొరవ చూపి గూనలు వేయించి రోడ్డు ధ్వంసం అయిన ప్రదేశాల్లో మర మ్మతులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. నాల్గవ వార్డులో వర్షం మూలంగా ఇండ్లలోకి నీరు వచ్చిన కుటుంబాలను పరామర్శించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, శాఖా కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, నాయకులు గంటెపాక శివకుమార్, బూడిద బిక్షం, తొలుపునూరి చంద్రశేఖర్, జోగుల శ్రీనివాస్, ఎండి మైనొద్దీన్, గునుగుంట్ల సత్యనారాయణ, జంపాల ఉమాపతి పులిపలుపుల నాగార్జున, మేడి భాషయ్య, కుక్కడపు స్వామి,జోగుల సాయికుమార్, పొన్న ఉప్పలయ్య,బత్తిని సందీప్, బొడ్డుపల్లి సంధ్య, ఖమ్మంపాటి ఉప్పలయ్య, శ్రీకృష్ణ,తుర్కపల్లి నరేష్, ఆకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి

**కనగల్, ఆగస్టు 12 (జనం సాక్షి)**
వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణలో గ్రామస్థాయిలోనీ అధికారులు సమన్వయంతో పనిచేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సుబ్బారావు కోరారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీరాజ్, వైద్య సిబ్బందితో ఏర్పాటుచేసిన అవగాహన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గున్యా లాంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఈ వ్యాధులు సోకకుండా ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలలో మురికి కాలువను ఎప్పటికప్పుడు శుభ్రపరచడం, మురుగునీరు నిల్వ ఉన్న దగ్గర దోమలు క్రిమి కీటకాలు వాలిన చోట దోమల మందును పిచికారి చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు, గ్రామాలలో వీధి కుక్కలు ప్రజలను గాయపరచడం జరుగుతుందని వాటిని నియంత్రించడంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో కే సుమలత, వైద్య అధికారి డాక్టర్ రామకృష్ణ, , వైద్య సిబ్బంది ,శే షా దేవి, వెంకటేశం, పద్మ, ఎం ఎల్ హెచ్పిఎస్




సాయి పల్లవి, ఊర్మిళ, ప్రియాంక, తేజస్విని, మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# ప్రతిపక్ష ఎంపీల అరెస్ట్ అవమానియం అప్రజాస్వామికం

## కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం, నిరసన ర్యాలీ : కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్



**భువనగిరి, ఆగష్టు 12 (జనంసాక్షి)**

భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ ఆధ్వర్యంలో నిన్న ఢిల్లీ పార్లమెంట్ లో లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ప్రియాంక గాంధీ మరియు ఇండియా కూటమి ప్రతిపక్ష ఎంపీలను మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని అరెస్టుకు అప్రజాస్వామికంగా అరెస్టుకు నిరసనగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుతంగా నిరసన ర్యాలీ చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ చేరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోట్నక్ ప్రమోద్ కుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బర్రె జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారత్ జోడో నఫ్రత్ చోడో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ గారు ఓట్ల చోరీపై పోరాటం చేస్తున్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడు పర్యాయలుగా దొంగ ఓట్లతో అ ప్రజాస్వామ్య రీతిలో గద్దెనెక్కి సింగిల్ బెడ్ రూమ్ ఇంట్లో 80 ఓట్లు ఓటర్ లిస్ట్ నమోదు చేసి దొంగ ఓట్లను సృష్టించుకుని గద్దెనెక్కిన నరేంద్ర మోడీ అరాచకాలను శ్రీ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ప్రజలకు ఓట్ల చోరీ గురించి వివరించడం జరిగింది ఎలక్షన్ కమిషన్ ఈసీ కార్యాలయానికి వెళ్తున్న ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలను ఈసీని కలవనీయకుండా వినతి పత్రం సమర్పించకుండా మా నాయకులను అక్రమ అరెస్టు చేయడం సరికాదు దీనికి బిజెపి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు ఓట్ల లిస్ట్ కు సంబంధించి అవకతవకలపై ఆటం బాంబులాగా వాస్తవాలు మాట్లాడితే జీర్ణించుకోలేని బిజెపి దానిపై నిరసనలు తెలిపే అవకాశాలను కూడా కాలరాస్తూ రాహుల్ గాంధీ ని, ప్రియాంక గాంధీ ని,మల్లికార్జున కార్య ని,విపక్ష ఎంపీలను అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం శ్రీ రాహుల్ గాంధీ లేవనెత్తుతున్న ఓటు జోరు పై ఈసీ న్యాయ విచారణ జరపాలి. ప్రజాస్వామ్యాన్ని విఘాతం కలిగించే చర్యలు వల్ల గొప్పగా మేమేదో విజయం సాధించాలని రాక్షసి ఆనందం పొందడం సరికాదని నరేంద్ర మోడీ అమిత్ షా బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు సరైన బుద్ధి చెప్తారని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి హతర్, జనరల్ సెక్రెటరీ ఎండి మజార్, కౌన్సిలర్లు పడిగెల ప్రదీప్, ఎండి సల్లావుద్దీన్, వడిచర్ల కృష్ణ యాదవ్, ఎంఈఓ బండారు రవి వర్ధన్, మాజీ అధ్యక్షులు బర్రె నరేష్, సత్యనారాయణ సీనియర్ నాయకులు సాల్వేర్ ఉపేందర్ చిన్నగారి బలరాం చందుపట్ల విశ్వేశ్వరరావు జిల్లా లీగల్ సేల్ అధ్యక్షులు నిషాంగి విద్యాసాగర్ నాకోటి రాము సిరికొండ శివకుమార్ గుమ్మి ఢిల్లీ రమేష జిల్లా ఉపాధ్యక్షులు సోమ రవీందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోకల యాదగిరి బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ బత్తిని జితేందర్ నల్ల మాస రవి మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దయాలా శ్రీశైలం గ్యాస్ చిన్న చామల సేన హీరేకర్ శ్రీనివాస్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ వేషాల ఉమాకాంత్ ఎంఏ హమీద్ మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎడ్ల శ్రీనివాస్ ముదిరాజ్ శివాలయం డైరెక్టర్ నరాల జంగయ్య ఎండి హాతిక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవం

జెండా ఆవిష్కరించిన జిల్లా యాదగిరి

**వేములపల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి):**

ఏఐఎస్ఎఫ్ స్థాపించి 90 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మాజీకార్యదర్శి,సిపిఐమండలకార్యదర్శి జిల్లా యాదగిరి జెండా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభూమి విముక్తి కై జరిగిన పోరులో ముందుండి నడిచిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని భారతమాత బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని కలలు కన్న ఎందరో విద్యార్థి అమరవీరులు స్వతంత్ర సంగ్రామంలో బలిదానం పొందిన ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్అని అయిన అన్నారు, ఆనాటి నుండి ఈనాటి వరకు విద్యార్థుల పక్షాన నిలబడి హాస్టల్ స్కూల్స్ కాలేజీలలో అన్ని సౌకర్యాలను కల్పించాలని నిరంతరం విద్యార్థుల పక్షాన పోరాటాలునిర్వహిస్తుందన్నారు. యువత మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను చిత్తు చేసుకోకుండా ఉండాలనే సంకల్పంతో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా యశ్వంత్ బొస్క పరమేష్ శివశంకర్ కార్తీక్ లోకేష్ సాత్విక్ ఇర్ఫాన్ మనీ గణేష్ మనోజ్ సాయి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ర్యాంకులు సాధించాలి

### మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి):**

విద్యార్థినీ విద్యార్థులు క్రమ శిక్షణతో సమయపాలన పాటిస్తూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి పాఠశాలకు, సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 950 మంది విద్యార్థినీ విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో షూస్ అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచి మనసుతో ముందుకొచ్చి విద్యార్థులకు షూస్ లు పంపిణీ చేసినందుకు మాజీ ఎంపిపి దంపతులకు విద్యార్థులు అందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ ఇందిర, పాఠశాల ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి , కట్టెబోయిన శ్రీనివాసులు, జాన్ నాయక్, వెంకట్, అశోక్, శివ ప్రసాద్ రెడ్డి, మధుసూదన్, నాగార్జున, నజీరుద్దీన్, సైదులు, అంజయ్య, సైదా నాయక్, గణేష్, నీరజ, శ్రీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయం వద్దకు పోటెత్తిన భక్తులు

కుంకుమార్చన, అభిషేకాల పూజలలో పాల్గొన్న భక్తులు..

మంగళ గౌరీదేవిగా దర్శనమిచ్చిన ఎల్లమ్మ అమ్మవారు..



**కనగల్, ఆగస్టు 12 (జనంసాక్షి):**

శ్రావణమాసం మంగళవారం రోజున ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్దకు భక్తులు పోటెత్తా రు. జిల్లా నలుమూల నుంచి భక్తులు కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో వచ్చి కుంకుమార్చన పూజలు, అభిషేకాల పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారిని దర్శించుకోని చీరలు, వడి బియ్యం, పట్టు వస్త్రాలు, కానుకలను సమర్పించుకో ని తమ మొక్కులను తీర్చుకున్నారు. డప్పు తప్పులతో మహిళలు బోనాలు తీసి ఆలయం చుట్టూ మూడుసార్లు ప్రదక్షణలు గావించి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి పర్యవేక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి ఎల్లమ్మ అమ్మవారిని మంగళ గౌరీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది జై చంద్రయ్య గౌడ్, నాగేశ్వరరావు కే ఉపేందర్ రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు, రాజయ్య, సిహెచ్ శ్రవణ కుమార చార్యులు, ప్రవీణ్ కుమార్ చార్యులు, దామోదర రావు, మహేశ్వరరావు, ఫణి కుమార చార్యులు, శ్రీను, సిహెచ్ శ్రీకర్ తదితరులున్నారు.

## కనీస వేతనాల చట్ట సవరణ చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

73 షెడ్యూల్ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతన జిఓలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో వివిధ పరిశ్రమల్లో, వివిధ ప్రభుత్వ శాఖల్లో వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారని వారికి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కార్మికులు, ఉద్యోగులు నిత్యం అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021 సంవత్సరం జనవరిలో షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ల జీవోలను జారీ చేశారు కానీ, వాటిని గెజిట్ చేయకుండా పెండింగ్ లోనే ఉంచారన్నారు. తదుపరి మరో 12 ఎంప్లాయిమెంట్లను కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వానికి పంపినప్పటికీ 17 షెడ్యూల్ లలో కనీస వేతన సవరణ చేయకుండానే కమిషనర్ కార్యాలయంలోనే ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన గత పదేళ్లలో నాలుగు కనీస వేతనాల సలహా మండళ్లను ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిస్ జీవోలలో కనీస వేతన నిర్ణయం సవరణల గురించి ప్రభుత్వానికి పలుమార్లు సిఫార్సులు కూడా చేయడం జరిగిందని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరిగే విధంగా



రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతన సవరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వల్లపు దాసు సాయికుమార్, పెయింటర్స్ కమిటీ సూర్యాపేట పట్టణ కోశాధికారి కొత్తపల్లి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నోటిఫికేషన్ లోపు మహిళా కాంగ్రెస్ కమిటీ లన్ని పూర్తి చేయాలి : నీలం పద్మ




**భువనగిరి, ఆగష్టు 11(జనంసాక్షి)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ నేతలు పనిచేయాలి. యాదాద్రి భువనగిరి జిల్లా లో మహిళా కాంగ్రెస్ నేతల సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అధ్యక్షతన భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ నేతల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ దివ్య విచేయడం జరిగింది. నీలం పద్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు గారి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి మరియు మండల గ్రామ బ్లాక్ బూత్ కమి .కమటీలు వేయాలని పూర్తిస్థాయిలో కార్యవర్గం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళకు వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం కొత్తగా పది లక్షలకు పైగా రేషన్ కార్డులు అందజేయడంతో పాటు సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్న విషయాన్ని గర్వంగా ప్రచారం చేయాలని మహిళా కాంగ్రెస్ నేతలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా కష్టపడాలని కోరారు అదేవిధంగా జనాభాలో సగభాగం ఉన్న మహిళలు రాజ కీయంగా చాలా వెనుకబడి ఉన్నారని స్థానిక సంస్థ లలో 50% మహిళా ప్రతినిధులు ఉన్నట్లుగా శాసన సభలో మరియు పార్లమెంటులో 30% శాతం మహిళ సభ్యులు ఉండేటట్లు ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని కోరారు జిల్లాలో నామినేట్ పదవుల్లో 50% పదవులు మహిళలకు కేటాయించాలని మహిళా కాంగ్రెస్లో కష్టపడ్డ మహిళా నేతలను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికలలో టికెట్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తా నని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో జిల్లా జనరల్ సెక్రెటరీ కవిత వనజ రెడ్డి .జయ .బ్లాక్ అధ్యక్షులు స్వరూప రాణి మాధవి మండల అధ్యక్షులు సమావేశంలో జిల్లా పి రజిత దీప ఎన్ రేణుక. స్వాతి అనిత చింతకిది రేణుక భానుమతి జ్యోతి మండల కమిటీలు బ్లాక్ కమిటీలు పట్టణ కమిటీలు బూత్ కమిటీల మెంబర్స్ మొదలగువారు పాల్గొన్నారు.



## ఢిల్లీ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు కోదాడ విద్యార్థులు..

**కోదాడ, ఆగస్టు 12 (జనంసాక్షి):**
భారత ప్రభుత్వం ఘనంగా న్యూఢిల్లీలో ఆగస్టు 15న స్వాతంత్ర్యదినోత్సవం వేడుకలకు కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు 15మంది అర్హత సాధించారు.భారత రక్షణ శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన భారత స్వాతంత్ర్య దినోత్సవం సంబరాలను పురస్కరించుకొని మూడు అంశాలపై దేశ వ్యాప్తంగా జూన్ 15 నుంచి జూలై 31 వరకు క్విజ్ లు వరుస గా నిర్వహించారు. మూడు వరుస క్విజ్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ మార్కులు సాధించిన వారిని ఎంపిక చేయడం జరిగినది.దేశవ్యాప్తంగా 2,15,076 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. రక్షణ శాఖ ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన 200 మందిని ఎంపిక చేసి ప్రత్యేక ఆహ్వా నితులుగా ఆహ్వానించడం జరిగింది.సూర్యాపేట జిల్లా కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు పోటీలలో 182 మంది పాల్గొన్నా రని వారిలో 15 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి 200 మందిలో స్థానం సంపాదించారని ప్రిన్సిపాల్ ఉస్తేల రమా సోమిరెడ్డి తెలిపారు. విద్యార్థులు న్యూఢిల్లీలో ఆగస్టు 15న భారత ప్రధానినరేంద్ర మోడి జాతీయ పతాకాన్ని ఎగుర వేసే కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి తిలకించడానికి ప్రత్యేక అర్హత పత్రం సాధించారని ప్రిన్సిపాల్ వివరించారు. అర్హత సాధించిన విద్యార్థులను డైరెక్టర్ సోమిరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

## అంతంపేటలో టీ బీ క్యాంపు నిర్వహణ

**మర్రిగూడ, ఆగస్టు 12( జనంసాక్షి):** మర్రిగూడ మండలం లోని అంతంపేట గ్రామంలో టి.బి నోడల్ సూపర్వైజర్ జే ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో టీబీ ఎంబీఏ క్యాంపు నిర్వహిం చడం జరిగింది. ఈ క్యాంపును ఉద్దేశించి జే. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు తుమ్ము లు వస్తు న్నట్లయితే దీని ద్వారా క్షయకారక ట్యూబర్క్యులోసిస్ బ్యాక్టీరి యా గాలి ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతూ రోగవ్యాప్తికి దోహదం చేస్తుంది.అని ఇంటి లక్షణాలున్న వారు ప్రథమంగా మాస్కులు ధరించాలి. అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకొని ఉచిత తెమ్మడ మరియు ఎక్స్రే పరీక్షలు చేయించుకొని లక్షణాలున్న వారు ఉచిత టీ బి మందులు వాడి వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని కోరా రు. ఈ క్యాంపులో ఎం.ఎల్. హెచ్ పి. ప్రశాంతి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినారు, ఏఎన్ఎం అరుణ మేరి, బీపీ మరియు షుగర్ పరీక్షలు చేసినారు.కార్యక్రమంలో ఆశలు మమత, ఐ.సునీత ముత్యాలి,ఎ.సునీతగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపి బీసీలకు వ్యతిరేకం : పోరాటాల ద్వారానే రిజర్వేషన్లు సాధ్యం




**మేళ్లచెరువు (జనంసాక్షి)**
మేళ్లచెరువు మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కమిటీ లో భాగంగా తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా బిజెపి ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకమని సిపిఎం కార్యదర్శి వటెప్పు సైదులు విమర్శించారు . బీసీలకు 42 శాతం రిజర్వేషలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ రాజేందర్ రెడ్డి గారికి మెమోరం అందజేయడం జరిగింది .ఈసందర్భంగా సైదులు మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ తన మూల సిద్ధాంతంలోనే రిజర్వేషన్లకు వ్యతిరేకమని రాజ్యాంగబద్ధంగా సంక్రమించాల్సిన రిజర్వేషన్లను మోడీ సర్కార్ అడ్డుకుంటుందని ఆయన విమర్శించారు తెలంగాణ పట్ల మోడీ సర్కార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడం ద్వారా స్థానిక సంస్థలతోపాటు విద్యా ఉద్యోగాల్లో ఉపాధిలో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేంత వరకు ఐక్య ఉద్యమాలు చేస్తామని పోరాటాల ద్వారానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమని అందుకు పోరాటాలకు సిద్ధం కావాలని వి సైదులు పిలుపునిచ్చారు . బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు ఎస్సీ, ఎస్టీ బీసీలు సకల జనులంతా ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు . రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకొని పోవాలని వారు అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుండు సైదులు. బత్తుల సైదులు .బావని ఆదినారాయణ. కే. నరసింహారావు. ముంజల శంకర్. నరేష్ .శంబయ. స్వామి. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ

ఆత్మకూర్ ఎం ఆగస్టు 12 (జనం సాక్షి) :
ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) గారి కూతురు చింతపండు సక్పాల్ పటేల్ జన్మదిన సందర్భంగా మంగళవారం నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో బాగంగా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ "షూస్" (బూట్లు మరియు సాక్స్ )పంపిణీ చేసారు.....ఆలేరు నియోజిక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలను తన సొంత పిల్లలుగా చూసుకుంటూ భవిష్యత్తులో తనవంతుగా విద్యార్థులందరికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాథనోపాధ్యాయులు మహాదేవ రెడ్డి గారు, జిల్లా. విద్యా శాఖధికారి సత్యనారాయణ గారు, ఆత్మకూర్ ఎం ఆర్ ఓ, మాజీ సర్పంచ్ లు, నాయకులు, యువజన సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు..



## ఈ నెల15న జిల్లా గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

### శంకుస్థాపన చేయనున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఈ నెల15న జిల్లా కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయంలో గల పాత గ్రంథాలయ స్థలంలో నూతనంగా నిర్మించే జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు తెలిపారు.మంగళ వారం జిల్లా గ్రంథాలయంలో శంకుస్థాపన జరిగే స్థలాన్ని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు ఒక కోటి 50 లక్షల వ్యయంతో సుమారు 700 గజాల స్థలంలో కమ్యూనిటీ హాల్,కార్యాలయం, గ్రంథాల పుస్తక స్టోరేజ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున పాఠకులు, ప్రజలు, కవులు కళాకారులు, అభిమానులు తరలివచ్చి శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో లైబ్రరియన్స్ శ్యాంసుందర్ రెడ్డి, రంగారావు, భాస్కర్, కిషోర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కర్నాటి కిషన్, జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారు రాజా, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, ఉపాధ్యక్షులు తప్పీ గాంధీ, కక్కిరేణి చంద్రశేఖర్, కొత్త మల్లికార్జున్ ,పేరూరి అశోక్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాకుళపు రాము తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో సీతారాం ఏచూరి జయంతి : ఉద్యమ మార్గదర్శి ఏచూరి

**కారేపల్లి, అగష్టు12(జనంసాక్షి) :**
అమరజీవి సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతిని మంగళవారం కారేపల్లి లోని భాగం రామనర్సయ్య భవన్‌లో నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) వైరా డివిజన్ నాయకులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన సభలో కారేపల్లి మండల సీపీఐ(ఎం) కార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ సీపీఐ(ఎం), కమ్యూనిస్టు ఉద్యమాన్ని భారతదేశ నలుదిశల విస్తరింపజేసినాడన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని భారత దేశ పరిస్థితుల కనుగుణంగా అన్వయించడంలో కీలక పాత్ర పోషించిన మేధావి అని కొనియాడారు. బీజేపీ అధికారం కోసం భారత జాతిని కులాలు, మతాలుగా విభజిస్తూ ఉన్మాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు.



మతోన్మాద శక్తులకు ఎదుర్కొవటానికి ఇండియా కూటమికి రూపు రేఖలు దిద్దిన మార్గదర్శి ఏచారి అని అన్నారు. ప్రజలను చైతన్యపరిచి మతోన్మాద శక్తులు, ప్రజా సమస్యలపై పోరాటాలు నెరపటమే ఏచూరి కి ఇచ్చే నివాళ్లు ఆని అన్నారు. ఈకార్యక్రమంలో మున్నా, మోహన్ రావు, కుమార్, కృష్ణ, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలోని తొమ్మిదో వార్డులో దివస్ లేబరేటిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, ఆగష్టు 11(జనంసాక్షి)**
భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి పట్టణంలోని వివిధ వార్డుల యందు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని స్థానిక 9వ వార్డ్ యందు దివిస్ లేబరేటరీస్ యొక్క సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది. ఆ తదుపరి 13వ వార్డు యందు నూతన ట్రాన్స్ ఫార్మర్ను ప్రారంభించడం జరిగింది అంతేకాకుండా వార్డు నం. 13, 20 28, 30లలో పర్యటించి శిథిలావస్థకు చేరినటువంటి మురికి కాలువలను గుర్తించడం జరిగింది. సదరు గుర్తించి నటువంటి మురికి కాల్వల యొక్క పునర్నిర్మాణ పనులకు తగిన అంచనాలు మరియు ప్రతిపాదనలు తయారుచేసి నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ ఆవైస్ చిస్తి, మున్సిపల్ కమిషనర్ జి. రామలింగం , శ్రీయుత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వై కొండల రావు, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీని, విజయవంతం చేయాలి : కరపత్రం విడుదల పల్లగొర్ల మోదీరాందేవ్

**భువనగిరి, ఆగష్టు 11(జనంసాక్షి)**
ఓబీసీ సమస్యల పైన ఆగస్టు 18 19 న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరి పట్టణ కేంద్రంలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసి అభివాదం చేశారు. %దీఎ% విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ %వీూ% ఆర్ కృష్ణయమ్మ ఆధ్వర్యంలో బీసీ సమస్యల పరిష్కారం కోసం జాతీయ సెమినార్, జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి తరలిరావాలని అన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే %ూజ, ూ,దీజ% బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రానున్న బడ్జెట్లో బీసీలకు రెండు లక్షల కోట్లు కేటాయించాలని అలాగే విద్యారంగానికి కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నారు ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు బీసీలకు రాను ఎన్నికల్లో 42% జీవో తీసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల



చేయాలని సంక్షేమాష్టలకు సొంత భవనాలు నిర్మించాలని మెస్చార్జులు 3,000లకు పెంచాలని , రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం ఢిల్లీలో సవతి తల్లి ప్రేమతో ధర్నా చేస్తున్ననారు బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ లేకుండా ఎన్నికల నిర్వహిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని అగ్నిగుండం చేసుకొని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంపత్, మంజుల, శిరీష గౌడ్, ఉమా రెడ్డి, స్నేహ, రమాదేవి, ఉదయ్ శ్రీ, మానస, ప్రత్యూష, విఘ్నే శ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మేకలతండాలో కలప పట్టివేత

**కారేపల్లి, అగష్టు12(జనంసాక్షి):**
కారేపల్లి మండలం మేకలతండాలో మంగళవారం ఫారెస్టు అధికారులు కలపను పట్టుకున్నారు. మేకలతండా కు ఈర్య అనే వ్యక్తి ఆదే గ్రామంలో కార్పెంటర్ జక్కన్న వద్ద కలపతో సామాగ్రి తయారు చేయిస్తున్నాడు. దీనిపై కొందరు ఎఫ్‌డీవో కు తెల్పటంతో వెంటనే స్థానిక ఫారెస్టు అధికారులను ఎఫ్‌డీవో అప్రమత్తం చేశారు. కారేపల్లి ఫారెస్టు అధికారులు జక్కన ఇంట్లో తనిఖీలు చేసి చెక్క దుంగలు స్వాధీనం చేసుకున్నారు. చెక్కదుంగలతో పాటు దూగాడ మిషన్ ను ఫారెస్టు అధికారులు స్వాధీనం చేసుకోని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు డీఆర్వో అయేషా తెలిపారు.

# ఎం కె ఆర్ లో జాతీయ గ్రంథాలయ దినోత్సవ వేడుకలు



**దేవరకొండ, ఆగష్టు 12(జనం సాక్షి)**
దేవరకొండ పట్టణంలోని ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో మంగళవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. లైబ్రరీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన జాతీయ గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి ముఖ్యఅతిథిగా పాల్గొని లైబ్రరీల ప్రాముఖ్యత ను, జ్ఞానాన్ని పంచుకోవడంలో వాటి పాత్రను గుర్తు చేశారు. గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ 40 పుస్తకాలను లైబ్రరీ కోఆర్డినేటర్ డాక్టర్ కె రేణుకకు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్, లింగమయ్య, జి లింగారెడ్డి ,లైబ్రరీ కోఆర్డినేటర్ డాక్టర్, రేణుక, లైబ్రరీ రికార్డ్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి తోపాటు తదితర అధ్యాపక , అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## మండలంలోని కార్యక్రమాలకు
# డీజేలకు అనుమతి లేదు

❑ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి

**మునగాల, ఆగస్టు 12(జనంసాక్షి):**
మునగాల మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో ఎలాంటి రాజకీయ, కుటుంబ, పండుగలకు డీజే(డిస్క్ జాకీ)ల నిర్వహణకు ఎలాంటి అనుమతి లేదని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మంగళవారం మునగాల పోలీస్ స్టేషన్లో డీజే యజమానులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొని తెలియజేశారు. మండలంలో డీజేలను నిర్వహిస్తున్న వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి కొన్ని సూచనలు తెలియజేశారు. మండలంలో వినాయక చవితి, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, పండగలు, వివాహాల సమయాలలో ఎక్కడ కూడా డీజేలు వాడకూడదని, డీజేలు పెట్టడం వల్ల వచ్చే అనర్థాలను అందరికీ వివరించి చెప్పడం జరిగింది. ఇకనుంచి ఎవరైనా డిజేలు పెట్టి బైండోవర్ ను ఉల్లంఘన చేస్తే వారు ప్రభుత్వానికి ఐదు లక్షలు డిపాజిట్ చేయవలసి ఉంటుందని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. మండలంలో ప్రముఖంగా డిజే నిర్వహిస్తున్న 12 మందిని మునగాల తహసిల్దార్ ముందు ఐదు లక్షల రూపాయల పూచికత్తుకు బైండోవర్ చేయనైనదని తెలిపారు. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు చట్ట విరుద్ధంగా డీజేలు పెట్టిన వారికి సపోర్టుగా రాకూడదని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్, పోలీసులు పాల్గొన్నారు.



# రూట్ మార్చిన రేషన్ మాఫియా!

**○ రేషన్ బియ్యం రీసైక్లింగ్ మాఫియా.. ○ సంచులు మారినా బియ్యం అదే!**

- ❑ ప్రజల కష్టాలు
  - దళారుల లాభాలే లాభాలు
- ❑ అధికారుల మౌనమే ప్రశ్నార్థకం




**చంద్రుగొండ, ఆగస్టు 12(జనంసాక్షి):** ప్రభుత్వం వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం ఇచ్చింది. అయితే ఈ నిర్ణయాన్ని కొంతమంది దళారులు లాభాల బాటలోకి మలుచుకున్నారు. తెల్ల రేషన్ కార్డుదారుల వద్ద నుండి కిలోకు ?12%-?%15కి బియ్యం కొనుగోలు చేసి, రైస్ మిల్లులకు తరలించి రీసైక్లింగ్ చేసి సన్నబియ్యంగా మార్చి మార్కెట్లో ?40%-?%45కు అమ్ముతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.వందల క్వింటాళ్ల బియ్యం అక్రమ మార్గంలో మార్కెట్లోకి చేరుతోందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఒక క్వింటాల్‌పై సుమారు ?2000 వరకు లాభం దళారుల జేబుల్లో పడుతోందని సమాచారం. ఇది నియోజకవర్గ వ్యాప్తంగా సిండికేట్ పద్ధతిలో జరుగుతుందని స్థానికులు అంటున్నారు.ప్రజల వద్దకు వచ్చే ప్రభుత్వ బియ్యం ౦ సంచులు, లేబుళ్లు మార్చి ౦ ప్రైవేట్ మార్కెట్లలోకి ప్రవేశిస్తున్నది. ఈ అక్రమ రవాణాకు కొంతమంది అధికారులు, పోలీసుల మౌనం దళారులకు బలం ఇస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రివేళల్లో పెట్రోలింగ్ సమయంలో కూడా ఇలాంటి బియ్యం లారీలు, వ్యాన్లు నిర్బంధించకుండా వెళ్లిపోతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.

**ప్రజల డిమాండ్**

ఈ దందాను అరికట్టాలంటే జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు తక్షణం ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. బయట మార్కెట్లో రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేస్తూ అమ్మకాలు జరిపే మిల్లులు, గిడ్డంగులు, రవాణా వాహనాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని గళమెత్తుతున్నారు.



## ప్రైవేట్ ఎలక్ట్రిషన్ నూతన కమిటీ ఎన్నిక

**బోనకల్, ఆగష్టు 12,(జనంసాక్షి):** మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో గల తేజ ఫంక్షన్ హాల్ నందు మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ నూతన కమిటీ ఏర్పాటు చేయడమైనది ఈ కమిటీ ఏర్పాటుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు అంజయ్య , ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాలరాజు, కార్యదర్శి అజిద్ షరీఫ్, తల్లాడ మండలం అధ్యక్షులు వెంకటేశ్వరరావు, వైరా పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ గారపాటి అశోక్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కమిటీ ఏర్పాటు మండలంలో అన్ని గ్రామాల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ లు పాల్గొని నూతనంగ అధ్యక్షులను, ఉపాధ్యక్షులను,ప్రధాన కార్యదర్శులు,సహాయ కార్యదర్శి, కోశాధికారి ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా కరివేద కనకారావు, ఉపాధ్యక్షులుగా చింతలచెరువు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బండి ముఖేష్, సహాయ కార్యదర్శిగా తోటపల్లి శ్రీనివాసరావు, కోశాధికారిగా మేడిపల్లి వీర బ్రహ్మచారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం ఎన్నికైన వారు మాట్లాడుతూ మండలంలో ప్రైవేటు ఎలక్ట్రిషన్ కి ఎటువంటి సమస్యలు వచ్చిన ముందుండి ఆ సమస్యను పరిష్కరిస్తామని ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా తమ పనులు చేసుకుంటామని ప్రతి ఒక్క సభ్యుడికి అండగా ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ పాల్గొన్నారు.



## నాచారం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

ఆగస్టు 12, (జనంసాక్షి): ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి తుమ్మల దమ్మపేట మండలం నాచారం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగు సినీ పరిశ్రమ మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని రాష్ట్ర మంత్రిలితుమ్మల నాగేశ్వరరావులి అశ్వారావుపేట ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణలి మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ప్రజాసేవలో నిలిచిన మహానుభావులని ఆయన స్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.

## ఆదమరిస్తే అనంతలోకాలకే : ఎం వి ఐ

- ❑ ఒకరి తప్పు మరొకరి కుటుంబం బలి
- ❑ చరవాణితో డ్రైవింగ్ ప్రాణానికి ముప్పు.
- ❑ మత్తుపదార్థాలు సేవించి వాహనం నడపరాదు..



**భద్రాచలం, ఆగస్టు 12 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- వాహనాలు నడిపేటప్పుడు ఆదమరిస్తే అనంతలోకాలకే వెళ్ళక తప్పదని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య అన్నారు. మంగళవారం భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో వాహనదారులకు డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వాహనదారులు హెల్మెట్ ధరించండి,సీట్ బెల్ట్ ధరించాలనే పదాలు వినటానికి తేలిక కానీ రహదారిలో ప్రమాదానికి గురైతే రెండు కుటుంబాలు రోడ్డున పడుతాయనే విషయం వాహనదారులు గుర్తుంచుకోవాలనే తెలిపారు. మద్యం గంజాయి మత్తు పదార్థాల సేవించి వాహనం నడపరాదు. వాహనదారులు దూర ప్రాంతాలు ప్రయాణం చేసే సమయంలో కొంత సమయం విశ్రాంతి తీసుకోవటం వల్ల ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వేగ నియంత్రణ చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. సమయం కంటే ప్రాణం విలువైనది ఐదు పది నిమిషాల ఆలస్యం పెద్ద నష్టం జరగదు కానీ అతివేగం వల్ల తొందరగా వెళ్లాలని ఆలోచిస్తూ ముందుకెళ్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో వాహన చోదకులు, వాహనదారులు, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

### సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



**బోనకల్, ఆగస్టు 12 (జనంసాక్షి):** బోనకల్ మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు సాగుచేస్తున్న పంట నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిమాండ్ చేశారు. మంగళవారం బోనకల్ గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఆయిల్ ఇంజన్లతో పోలంలోని వర్షపు నీటిని బయటకు తీస్తున్న రైతులతో మాట్లాడి పంట నష్ట అంచనాను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ పత్తి, వరి పంటలు అకాల వర్షంతో నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులను సత్వరమే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. వ్యవసాయ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటల నష్టం అంచనా వేయాలని అన్నారు. ఈ సంవత్సరం రుతుపవనాలు సకాలంలో వచ్చి వ్యవసాయానికిఅనువుగా ఉందని సంతోషించే లోపే, అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, టిఆర్ఎస్ మండల నాయకులు యార్లగడ్డ రమేష్, రైతులు మరీదు నాగేశ్వరరావు, మంద రాము తదితరులున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత..



**ఖమ్మం రూరల్, ఆగష్టు 12 (జనంసాక్షి)** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 30 డివిజన్ కు చెందిన గణపారపు ఉపేందర్ కు మంజూరైన 60 వేల రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. లబ్ధిదారులు అనారోగ్య ఖర్చుల నిమిత్తం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల పక్షాన పోరాడేది, పార్టీలకు అతీతంగా పనిచేసేది కాంగ్రెస్ పార్టీ నేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రవి,భూక్య సురేష్ నాయక్, ఎర్ర శేఖర్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారీ, వెంపటి వెంకన్న, అప్పలనేని రాము, రమేష్, కళ్లెం శేశిరెడ్డి, రంజిత్ నాయక్,అశోక్ రెడ్డి, కేశిరెడ్డి, సురేష్ రెడ్డి తదితరుల తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి ఆర్థిక సాయం అందించిన బాల్యమిత్రులు..

**తుంగతుర్తి ఆగస్టు 12 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన గోపగాని మహేష్ ఇటీవల అనారోగ్యానికి గురై పక్షవాతం రావడంతో మంగళవారం అతనితో చదువుకున్న తోటి బాల్యమిత్రులు అండగా నిలిచారు. ఈ మేరకు మహేష్ ను పరామర్శించి రూ.14 వేల ఆర్థిక సాయం అందించారు. మహేష్ కు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్వాయి నగేష్, కొండగడుపుల మధుసూధన్, షేక్.యాకుబ్, రుద్ర సతీష్, కొండ సందీప్, కల్లూరి గణేష్, వడ్లకొండ సైదులు షేక్.నబీ, కస్తూరి గోపి, యట్టం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలు పై ఉక్కు పాదం మోపాలి..

### గంజాయి,మత్తు పదార్థాలను అడ్డుకుందాం - యువత భవిష్యత్తును కాపాడుకుందాం

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ

**టేకులపల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి):** గంజాయి మత్తు పదార్థాలు లాంటి అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తం గా ఉంటూ, వారు చేసే అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకొని యువత భవిష్యత్తును కాపాడుకుందా మని, అందుకు మండల ప్రజలు సహకరించాలని టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ కోరారు. ఇటీవల నిషేధిత గంజాయి మత్తు పదార్థాల లాంటి అసాంఘిక కార్యక్రమాలు పెరిగాయని, మండల ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ సహకరించా లని విజ్ఞప్తి చేశారు. మంగళవారం టేకులపల్లి సర్కిల్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి,ఇతర మత్తు పదార్థాలను నిర్మూలించుటకు ఉక్కు పాదం మోపడం ఎంతైనా అవసరమన్నారు. గంజాయి సరఫరాలో ఎంతటి వారైనా కఠిన చర్యలతో పాటు జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ఇకపై గంజాయి స్థావరాలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాలలో అనుమానిత వ్యక్తులు సంచరించిన, ఎలాంటి అనుమానాలు వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. జరగబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రధాన కూడలిలలో సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధాన కూడలి లలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వాహనాలను ఇష్టానుసారంగా రోడ్లపక్కన నిలుపుదల చేస్తేకేసులు నమోదులతోపాటు, ఫైన్ లు విధించడం జరుగు తుందని హెచ్చరించారు. షాప్ యజమానులు ప్రధాన రహదారుల ప్రక్కన ఆర్ అండ్ బి రోడ్డును అతిక్రమించి ఇష్టానుసారముగా కూరగాయలు షాపులు,ఇతర స్టాల్స్ ని ఏర్పాటు చేసి పాదచారులకు, ప్రయాణికులకు, వాహన దారులకు ఆటంకం కలిగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శాంతి భద్రతలు, ట్రాఫిక్ అంతరాయాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఎలాంటి కార్యక్రమాలకైనా డీజే లను ప్రధాన రహదారిపై, ప్రధాన కూడలిలలో వినియోగించకూడదని తెలిపారు. ఈ సమావేశంలో టేకులపల్లి, బోడు సబ్ ఇన్స్పెక్టర్లు అలకుంట రాజేందర్, పొడిసెట్టి శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.







## విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇన్స్పైర్ & ఇగ్నైట్ కార్యక్రమం

### ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట ఆగస్టు 12, (జనంసాక్షి):** నేను సైతం విద్యాభివృద్ధికి చేయూత అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యార్థుల చదువుల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు భవిష్యత్తు పట్ల స్పష్టమైన దిశా నిర్దేశం చూపించేందుకు 'ఇన్స్పైర్ %డ% ఇగ్నైట్' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణలి విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కోసం హైదరాబాదు నుండి ప్రత్యేకమైన మోటివేషన్ స్పీకర్లను ఆహ్వానించి అశ్వారావుపేట ముస్లిం మైనారిటీ బాలికల పాఠశాల ఏజీహెచ్ఎస్ బాలికల పాఠశాల మద్దికొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ కార్యక్రమాలు చేపట్టారు ఇన్స్పైర్ మైండ్స్ %-% ఇగ్నైటింగ్ సోల్స్ సభ్యులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం లక్ష్యసాధన భవిష్యత్తు ప్రణాళిక వంటి అంశాలపై చక్కని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి స్ఫూర్తి సహకారం అందించిన సంస్థ వ్యవస్థాపకులు శ్రీ లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీడీఏ పీవో బి. రాహుల్ , మోటివేషన్ స్పీకర్స్ జైపాల్ ,రంజిత్ , సుధాకర్ , రామ్ , శ్రవణ్ , అయ్యప్ప , సురేంద్ర , నవీన్ , ఖాసీం , మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రావు,స్థానిక అధికారులు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు మాట్లాడుతూ విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాల వరకే పరిమితం కాకుండా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు మనసులో అగ్ని వెలిగించాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని పేర్కొన్నారు



## ప్రభుత్వ విద్య పరిరక్షణకై సమరశీల పోరాటాలు నిర్వహించేది : ఏఐఎస్ఎస్

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్

### ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**టేకులపల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి):** ప్రభుత్వ విద్య పరిరక్షణకై సమరశీల పోరాటాలు నిర్వహించేది ఏఐఎస్ఎఫ్ సంఘమేనని జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రామచందర్ హాజరైయ్యారు. అనంతరం రామచందర్ ఏఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఎగురవేశారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కర్లపూడి సుందర్ పాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆవిర్భావ సమావేశంలో షాహిద్ మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్య మంలో అసమాన పోరాటాలు నిర్వహించి,ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి ఢిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువు-పోరాడు అంటూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని, విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అని పోరాటం చేసిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. ఎంతో మంది రాజకీయ వేత్తలను, మేధావులను అందించిన చరిత్ర ఏఐఎస్ఎఫ్ కు ఉన్నదని అన్నారు. ఈ వేడుకలల్లో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు గుగులోత్ సోనీ దేవ, ఐత శ్రీరాములు,శ్రీను, భాస్కర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల నిరసన



**టేకులపల్లి, ఆగస్టు 12(జనంసాక్షి):** నేడు ( బుధవారం) ఉదయం 10 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ చేపట్టే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి మండల అధ్యక్ష, కార్యదర్శులు రాయల ఇందిర, సంధ్యారాణిలు పిలుపునిచ్చారు. జిల్లాలో గల అన్ని సెక్టర్ లో ఉన్న అంగన్వాడి అండ్ హెల్పర్స్ ప్రతి సెంటర్ ను బందు పెట్టి, కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని వారి విజ్ఞప్తి చేశారు. తమపై మోపుతున్న అధిక భారాన్ని రద్దు చేయాలని, పాత సెల్ ఫోన్స్ నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా మీ డిపార్ట్మెంట్ సెల్ ఫోన్స్ పిడికి అందించి, ఫోన్ వర్క్ కి రామ్ రామ్ చెప్పే కార్యక్రమం విజయవంతం చేయడం కోసం అందరూ సహకరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమానికి రావడానికి మీ సెంటర్ సూపర్వైజర్ కి పర్మిషన్ లెటర్ ఇచ్చి అందరూ మీరు పడుతున్న బాధల్ని తెలియపరిచే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# మధిర ప్రభుత్వ దవాఖానలో పడకేసిన వైద్యం

### ఉదయం ఆసుపత్రి కి వచ్చి సంతకాలు పెట్టి వెళుతున్న ప్రభుత్వ వైద్యులు

### ప్రైవేట్ క్లినిక్ లతో లాభపడుతున్న డాక్టర్లు :బీజేపీ ఆధ్వర్యంలో మధిర ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన

**మధిర, ఆగస్టు 12 జనంసాక్షి:** మధిర లో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆసుపత్రిలోని పనిచేస్తున్న డాక్టర్లు సొంతగా ప్రైవేట్ క్లినిక్ లు ఓపెన్ చేసుకొని అధిక సంపాదనే లక్ష్యంగా పనిచేస్తూ పేదల ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టని డాక్టర్లు,సామాన్యులు, పేదవాళ్ళు కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక, ప్రభుత్వ దవాఖాన లో డాక్టర్ల కోసం పడిగాపులు కాస్తున్నారు, వర్షాకాలం ప్రారంభంలో వచ్చే సీజనల్ వ్యాధులు,జ్వరాలు, విజృంభిస్తున్న సమయంలో వైద్యులు పూర్తిస్థాయిలో,అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం చేయాలని కోరారు. కోట్లాది రూపాయిలతో గత ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసిన, ప్రారంభించ టానికి వెనుకడుతున్న ప్రస్తుత ప్రభుత్వం పెద్దలు పేదప్రజల ఆరోగ్యం పై దృష్టి పెట్టని ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం స్పందించి సామాజిక ఆరోగ్య కేంద్రానికి పూర్తి స్థాయి డాక్టర్లను నియమించి, నిర్మాణం పూర్తి అయిన వంద పడకల ఆసుపత్రి ని ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమం లో బీజేపీ మండల మరియు పట్టణ అధ్యక్షులు, శివరాజ్ సుమంత్, గద్దం శ్రీహరి చౌదరి, బీజేపీ జిల్లా నాయకులు, చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరావు, కుంచం కృష్ణారావు, పాపట్ల రమేష్, మండల నాయకులు, పగడాల నాగేంద్రబాబు, దోర్నాల రవీందర్, మాదిరాజ్ సాయిరామ్, బియ్యవరపు రామకృష్ణ, బొడ్డు మాధవసాయి, పింజారి ఖాజామియా,బొడ్డు రామకృష్ణలి, తదితరులు పాల్గొన్నారు.



# భారత సైన్యంలో ప్రత్యేకంగా యాదవ రెజిమెంట్ ను ప్రకటించాలి

## ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్..



గుర్రంపోడు: ఆగస్టు 12 (జనంసాక్షి)
భారతదేశ సైన్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యాదవ రెజిమెంటును ప్రకటించి యాదవుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని అఖిల భారత యాదవ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ అన్నారు. నల్లగొండ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేజ్ ఆంగ్ల రజ్ కలశ యాత్ర మంగళవారం దేవరకొండ నుండి బయలుదేరి గుర్రంపోడు మండలానికి చేరుకున్న సందర్భంగా గుర్రంపోడు మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1962 వ సంవత్సరంలో రేజ్ ఆంగ్ల అనే ప్రాంతంలో ఇండియా చైనా మధ్య జరిగిన యుద్ధంలో భారత సైన్యానికి చెందిన 120 మంది యుద్ధ వీరులలో 114 మంది యాదవ వీరులు వేలాదిమంది చైనా సైనికులను హతమార్చి వీరమరణం పొందారని వారి జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం భారత దేశ సైన్యంలో ప్రత్యేకంగా యాదవ రెజిమెంట్ ను ప్రకటించాలని కోరారు. ఈ నేపథ్యంలో కలశ యాత్ర బీహార్ రాష్ట్రంలో మొదలై 9 రాష్ట్రాలు దాటి తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించిందని ఈ కలశ యాత్రను నల్లగొండ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లాలోని ప్రజలు యాత్రకు బ్రహ్మరథం పడుతున్నారని, ఈ కలశ యాత్ర యాదవుల ఆత్మగౌరవానికి సంబంధించినదిగా యాదవ సోదరులు భావించాలని అన్నారు. యాత్రను విజయవంతం చేసిన యాదవ సోదరులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు సుధాకర్ యాదవ్, కార్యదర్శి లొడంగి గోవర్ధన్ యాదవ్,కలశ యాత్ర కన్వీనర్ సిహెచ్ కిరణ్ కుమార్ యాదవ్, మాజీ సైనికుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్,దేవరకొండ మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తగుళ్ల సర్వయ్య యాదవ్, యాదవ మహాసభ గుర్రంపోడు మండల అధ్యక్షులు జాల చిన్న సత్తయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి దోటి గణేష్ యాదవ్, పీఏ పల్లి మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, గుడిపల్లి మండల అధ్యక్షులు బూరుగు గురువయ్య యాదవ్, కే రామారావు, గుర్రంపోడు మండల మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్,యాదవ సంఘం నాయకులు జక్కుల భాస్కర్ యాదవ్,కే అంజయ్య యాదవ్, ఆవుల కుమార్ యాదవ్,మల్లేష్ యాదవ్,రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా సీఎం సహాయ నిధి

## - టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా

హుజూర్ నగర్, ఆగస్టు 12 (జనం సాక్షి):
పేదలకు అండగా సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుందని టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా అన్నారు. పట్టణంలోని మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు కలిసి మంగళవారం లబ్ధిదారుడైన పోతబత్తి సోమయ్యకు 37,500 ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో మంత్రి ఉత్తమ్ చొరవతో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతూ, ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు అత్యధికంగా బిల్లులు మంజూరు చేస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్ కే దక్కుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మల్లయ్య, బొద్దు గోవిందరావు, ముషం సత్యనారాయణ, రచ్చ సంజీవ్, గాంధీ, పోతబత్తిని శీను, దగ్గుపాటి నాగరాజు, గుంజ రామకృష్ణ, దగ్గుపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 20 న రామన్నపేటలో జానపద -సాంస్కృతిక జాతర

## కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

## ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్



రామన్నపేట, ఆగస్టు 12 (జనంసాక్షి):
ఈనెల 20,21న రామన్నపేటలో జరిగే ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి జానపద– వీధి నాటకోత్సవాలు, కళా ప్రదర్శనలు జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఎన్నారం గ్రామంలో దప్పు కళాకారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ వృత్తి కళాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి సబ్బండ కళారూపాల ప్రదర్శన చేయడం జరుగుతుందన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గ్రామీణ కళాకారులను జిల్లా వ్యాప్తంగా అనేక మందిని ఏకం చేసి జానపద జాతర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జానపద వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గ్రామీణ కళాకారులకు కనీసం గుర్తింపు లేదని వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులను అందించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వస్తున్న పాశ్చాత్య విష సంస్కృతి మూలంగా గ్రామీణ కళలు పట్టుతప్పుతున్నాయని, విష సంస్కృతి నేటి యువత మెదళ్ళను కబలిస్తుందని వాపోయారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఎన్నారం దప్పు కళాకారుల నూతన గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. నూతన గ్రామ అధ్యక్షులుగా దేశపాక నరేష్, కార్యదర్శిగా దేశపాక ప్రవీణ్, ఉపాధ్యక్షులు బిక్షం సహాయ కార్యదర్శిగా గణేష్, మొత్తం 25 మందితో గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి గంటెపాక శ్రీకృష్ణ, మండల నాయకులు తుర్కపల్లి నరేష్, మజ్జారి సాయికుమార్, బూడిద ఆదిత్య మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నరసింహా మృతదేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల..

కనగల్, ఆగస్టు 12 (జనంసాక్షి)
మండలంలోని లింగాలగూడెం బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి నరసింహ యాదవ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అకాల మరణం చెందాడు. అతను మరణించిన వార్తను గ్రామ నాయకులు మాజీ ఎమ్మెల్యేకంచర్ల భూపాల్ రెడ్డికి సమాచారం అందజేసిన వెంటనే హుటా హుటిన లింగాలగూడెంలోని చేరుకొనినరసింహ మృతదేహం పై పూల మాలలు వేసి నివాళులర్పించారు.30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నరసింహ కుటుంబ సభ్యులకు అందజేశా రు. నరసింహ మరణం టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. నరసింహ కుటుంబాన్ని కి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట కనగల్ సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవ రెడ్డి బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆయుధగోని యాదయ్య గౌడ్, దే పవెంకటరెడ్డి, కడారి కృష్ణయ్య, ఎర్ర మాద వెంకటరెడ్డి, జంగయ్య, కదిరి శ్రీశైలం, ఎంపల్ల సైదులు, నకరేకంటి నాగరాజు బొబ్బిలి మహేష్, సుంకిరెడ్డి శంకర్ రెడ్డి తదితరులున్నారు.

# అర్బయిన్ మాతం ప్రదర్శన షియా ముస్లిం భువనగిరి జిల్లా అధ్యక్షులు సయ్యద్ రజా హుస్సేన్



భువనగిరి, ఆగష్టు 12(జనంసాక్షి)
యాదాద్రి భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో ప్రవక్త మహమ్మద్ (స. అ) మనువడు ఇమాం హుసేన్ (అ. స) ఆయన అనుచరులు 72 మంది బలిదానాన్ని స్మరిస్తూ (40 రోజులు, వారాలు) అర్బయిన్ పురస్కరించుకుని మాతం ప్రదర్శన నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 3గంటలకు ఖిల్లా పీర్ల చావడి నుంచి జంప్ ఖాన గూడెం లోని హజ్రత్ అబ్బాస్ పీర్ల కొట్టం మీదుగా, ఖాజీ మోహల్లా బీబీ కా అలావా పీర్ల చావడి వరకు మాతం ప్రదర్శన ఉంటుంది. యువత కత్తులతో ఎదను బాదుకుంటూ విషాద గీతాలు నోహే, మర్సియా పఠించారు. షియా మౌల్వి ముహమ్మద్ ఆలి ధార్మిక ప్రసంగం చేసారు. హైదరాబాద్ నుంచి పెద్ద ఎత్తున షియా ముస్లిం లు తరలివచ్చారు. కార్యక్రమాల్లో షియా సంఘం అధ్యక్షుడు సయ్యద్ రజా హుసేన్, ప్రధాన కార్యదర్శి కల్బే హుస్సేన్, కార్య నిర్వాహక అధ్యక్షుడు సయ్యద్ మహేది హుస్సేన్, ప్రతినిధులు లాయక్ అలి, హైదర్ అలీ , తఖీ హుస్సేన్, సజ్జాద్ హుస్సేన్, అస్గర్ అహ్మద్, అద్నాన్ రజా, బాసిత్ అలి, ఆఘా మహెది తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల అక్రమ అరెస్టులు

హుజూర్ నగర్, ఆగస్టు 12 (జనంసాక్షి):
జాబ్ క్యాలెండర్ ని విడుదల చేయాలని చలో గాంధీ భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నిరుద్యోగులను మంగళవారం హుజూర్ నగర్ పట్టణ పోలీసులు అరెస్టు చేయడం అమానుషమని హుజూర్ నగర్ నిరుద్యోగ అభ్యర్థి ఇందిరాల నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేపడతామని, యూత్ డిక్లరేషన్ ను అమలు చేస్తామని హామీలు ఇచ్చిన రేవంత్ సర్కార్ నిరుద్యోగులను నిండా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఇందిరాల శివ, జడ సాయి, శ్రీకాంత్ , వినోద్, జాన్సన్ లు ఉన్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
మార్క్సిస్టు మేధావి,బహుముఖ ప్రజ్ఞశాలి, సీపీఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు.మంగళవారం సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ లౌకిక విలువల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ, దేశ ఐక్యత కోసం నిరంతరం పరితపించిన గొప్ప నాయకుడని కొనియాడారు.విద్యార్థి ఉద్యమాల నుండి దేశ రాజకీయాల్లో మహోన్నతమైన నాయకుడిగా ఎదిగారని అన్నారు.ఆ మహానుభావుని ఆశయ సాధన కోసం మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,జిల్లా కమిటీ సభ్యులు ఏలుగూరి గోవింద్, మేకనబోయిన శేఖర్,వేల్పుల వెంకన్న, జిల్లేపల్లి నరసింహారావు,వీరబోయిన రవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలుగూరి జ్యోతి, టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



## కాంగ్రెస్ పరిపాలనలో హిందూ దేవాలయాలకు రక్షణ కరువు

**వేములపల్లి ఆగస్టు 12 (జనంసాక్షి):**
కాంగ్రెస్,పాలనలోతెలంగాణలో హిందూ దేవాలయాల కు రక్షణ కరువైందని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు చిర్ర సాంబామూర్తి యాదవ్, బిజెపిమండల పెదమాం భరత్ లు ఆరోపించారు. బిజెపి చలో హైదరాబాద్ పిలుపు మేరకు వేములపల్లి పోలీసులు ముందస్తు చర్యగా మండలానికి చెందిన బిజెపి ముఖ్య నాయకులను మంగళవారం తెల్లవారు జామున అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందూ దేవాలయాలకు కు రక్షణ లేకుండా పోయిందని రాష్ట్ర వ్యాప్తంగా హిందూ దేవాలయాలపైదాడులు తీవ్రమయ్యాయన్నారు.ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునేరెత్తినట్టుగావ్యవహరిస్తుందని ఆరోపించారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ దేవాలయాన్ని ప్రభుత్వం దగ్గరుండి కూల్చి వేయించడం హేయమైన చర్య అని దాడులకు తెగబడుతున్న దుండ గులనువెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా బిజెపి నాయకులను పోలీసులతో అరెస్టు చేయించడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనమనివిమర్శించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జవ్వాజి సత్యనారాయణ, పెదమాం వెంకన్న, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెదమాం ప్రసాద్, బిజెపి మండల యువ నాయకులు ఇరుగుదొండ్ల నరేష్, సతీష్, శివ తదితరులు ఉన్నారు.



## ఘనంగా అంకాలమ్మ జాతర

చందంపేట ఆగష్టు 12(జనం సాక్షి)
అంకాలమ్మతల్లి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి నేడు చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామంలో అంకాలమ్మతల్లి జాతర మహోత్సవ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో కలిసి పాల్గొని అంకాలమ్మతల్లిని దర్శించుకొని వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఆ అంకాలమ్మ తల్లి ఆశీస్సులు దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఉండి సకాలంలో వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామ ప్రజలు మరియు చిత్రియాల బుడ్డోనితండ పెద్దమూల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్లమెంట్లో చట్టం చేసే వరకు పోరాటం

**- సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి**

**హుజూర్ నగర్, ఆగస్టు 12 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్లమెంట్లో చట్టం చేసే వరకు పోరాటాలు తప్పవని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం 42 శాతం బీసీ రిజర్వేషన్లు పార్లమెంటులో చట్టం చేయాలను కోరుతూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన అనంతరం 56 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపితే, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభు త్వం చట్టం చేయకుండా వక్ర భాష్యాలు చెబుతుందని, బిజెపి ప్రభుత్వా నికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని, బీసీ బిల్లును అడ్డుకొని బీసీలకు తీవ్ర ద్రోహం చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లు దేశమంతా అమలు చేయాల్సిం ది పోయి, రిజర్వేషన్లు అమలుకు ముందుకు వచ్చిన తెలంగాణ ప్రభుత్వం బిల్లును అడ్డుకోవడం సరైన కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఒంటరిగా పోరాటం కాకుండా అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకువెళ్లి ఐక్యంగా పోరా డాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వాసన బోయిన హుస్సేన్, పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు శీలం శ్రీను, తుమ్మకొమ్మయోన, చిన్నం వీరమల్లు, ఎలకా సోమయ్య గౌడ్, రేపాకుల మురళి, నర్సింగ్ లింగమ్మ, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మీసాల వీరబాబు, ఇందిరాల నరేష్,పార్టీ పట్టణ కమిటీ సభ్యులు శీలం వెంకన్న, పులిచింతల లక్ష్మమ్మ, పాశం వీరబాబు, పంగా వెంకటి, చింతకాయల మల్లయ్య, చింతకాయల పర్వతాలు, ఇంటి తిరపయ్య, దుగ్గి వేణు, ముసిని శంబయ, శీలం సావిత్రి, కిషోర్, వెంకటేష్ నాయక్, షేక్ కాసిం, కొప్పుల నాగమ్మ, పిట్టల నాగేశ్వరరావు, వట్టికూటి శ్రీను, అత్తిని అక్కమ్మ, తిరుపతమ్మ, దాసరి సుభద్ర, వెంకన్న, కృష్ణా, సైదా, గెల్లి రోశయ్య, భూపతి సైదులు, నెల్లుట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు స్వాగతం పలికిన నాయకులు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు సూర్యాపేట పట్టణ పార్టీ అధ్యక్షులు ఎండి అంజద్ అలీ



ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మంగళవారం హైదరాబాదు నుండి విజయవాడకు వెళ్తూ జిల్లా కేంద్రం సమీపంలోని హోటల్ సెవెన్ లో కొద్దిసేపు ఆగారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు సైనికుల వలె పని చేయాలన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, నాగుల వాసు,జావిద్ బేగ్, చెంచల నిఖిల్, బొజ్జ సంజయ్, భూక్య శివ, మధు, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఓట్ల చోరీపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి : సిపిఎం

రామన్నపేట, ఆగస్టు 12 (జనంసాక్షి):
బీహార్ లో కేంద్ర ఎన్నికల కమిషన్ అక్రమంగా లక్షలాది ఓట్లను తొలగించడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం రామన్నపేట పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ఒక స్వతంత్ర సంస్థ అనే విషయాన్ని విస్మరించిన భారత ఎన్నికల సంఘం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తుందని అన్నారు. భారత ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాలని ఏ పార్టీకి అనుబంధంగా పని చేయొద్దని బీహార్లో కేంద్ర ఎన్నికల సంఘం చేసిన పని దేశంలో రాజ్యాంగ సంస్థలు నిర్వీర్యం అయినాయి అనడానికి సంకేతం అని వారన్నారు. భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఓటు ఆయుధమని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు జులై 27న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన పత్రిక ప్రకటనల మేరకు 7.24 కోట్ల ఎన్యుమరేషన్ ఈ నమోదు పత్రాలు సేకరించబడి రిజిస్టర్ లో పేర్లు ఉండగా 2025 జూన్ 24న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు ఉన్నాయని, ప్రస్తుతం ఓటర్ల సంఖ్య 7.24 కోట్ల అని చెబుతున్నారని 65.6 లక్షల ఓట్లు ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఇంత మంది శాశ్వతంగా వలసపోయారని ఎలా నిర్ధారణకు వచ్చారని ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించారు. ఈ వ్యవహారం చూస్తుంటే ఎన్నికల సంఘం బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తూ దేశంలో బిజెపి అన్ని రాష్ట్రాలలో అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక పోషిస్తుందని వారు అన్నారు. బీహార్ రాష్ట్రంలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో 0 ఇంటి నెంబర్లతో 2.92లక్షల ఓటర్లు ఉన్నారని అన్నారు. బిజెపి దేశంలో అధికారంలోకి రావడానికి ఇలాంటి తప్పుడు పద్ధతులను అవలంబి స్తుందని వారు అన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, నాయకులు బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగే సోములు, మునికుంట్ల లెనిన్,గంటపాక శివకుమార్, శానగొండ రామచంద్రం, ఆముద ఆంజనేయులు, బావండ్లపల్లి సత్యం, గాదె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

